UNIVERSAL LIBRARY
OU_204907
UNIVERSAL LIBRARY

# వకుళమాలి

సహదేవ సూర్యప్రకాశరావు

శాలివాహనశకము

అంగీరస

# పరిచయము

సహదేవ సూర్యప్రకాశరావుగారు "మునిమాపు" అనే ఖండకావ్యసంపుటిని రచించి ప్రకటించి యున్నారు. తెలుగువారికి వారికవిత్వము పరిచయమైయే ఉంటుంది. మళ్ళీ ఈయేడు అంగీరసలో "వకుళమాల" కూడా ప్రకటించుచున్నారు. ఇది కూడా ఖండకావ్యసంపుటమే. వీరికవిత్వము నాటినుండి చెందిన పరిణామము ఈకావ్యము గోచరము కాగలదు. ఈవకుళమాలకు కవిగారు నన్ను పరిచయ వాక్యములను వ్రాయుమన్నారు. నేను సందేహించితిని. ఎందువల్లనంటే పంచాఙ్గ్నుల ఆదినారాయణశాస్త్రిగారు ఆంధ్రీకరించిన రాజశేఖర కవికావ్యమీమాంసలో కవికిని, భావుకునకును జరిగిన సంభాషణ జ్ఞాపకమునకు వచ్చినది. అది ఇది.

"ప్రి : ఎవరునీవు?

ఉ : అయ్యా! కవినినేను.

ప్రి : ఏమైనను అభినవసూక్తికలదేని మిత్రమా, చదువుము.

ఉ : ఇప్పుడు నేను కవితాప్రస్తావనే తలచుకొనటలేదు.

ప్ర : ఏల, ఇది?

ఉ : వినుఁడు. స్వయముగా తాను కవియై గుణదోషముల సారమునెఱిఁగి, చక్కగా విమర్శింపగల భావకుఁడే ఈప్రపంచములోలేడు. అథవా ఎచ్చటనైన నొకఁడున్నను, అతఁడు దైవవశమున మాత్సర్యమును విడియుండుటలేదు; కావుననే నేనుకవిత్వమును వదలితిని.'

ఆగ్రంథములోనే ఇంకొకచోట ఈవాక్యములున్నవి. 'ఎదుటలేకున్న (అనఁగా మృతినొందిన లేకున్నచో దేశాంతరగతుఁడైన) కవిసూక్తిగానము చేయుటయును దేశాంతరమున నున్న నుతించుటయును అనునది సనాతనముగా వచ్చుచున్న లోకధర్మము. ప్రత్యక్షు కవికావ్యమును, కులస్త్రీయొక్క రూపసంపదయు, గృహవైద్యుని వైద్యవిద్యయును, సాధారణముగా రుచింపవు. ఒకవేళ రుచించినచో ఎవ్వరికో ఒకరికే రుచించును' ఈ వాక్యములలోని సత్యమును గ్రహించినవాఁడనై నప్పటికి మిత్రునిమాట త్రోసివేయలేక ఈపనికి పూనుకొన్నాను.

'కవులయొక్క జాతిమత సిద్ధాంతములతో నిమిత్తమక్క ఱలేకుండ నెవ్వరు చెప్పినను ఎట్లు చెప్పినను వారి వచనము సజ్జనుల కెల్లరకు స్వాదగు వాక్యములయినచో సేవ్యమే అగును. ఒకవేళ అంతయు స్వాదువుగా లేకున్నను కొలదిపాటి స్వాదుత్వమున్నను అది ఆతుకమైన సేవ్యమే యగుచున్నది' అని కావ్యమీమాంస చెప్పుచున్నది. సూర్యప్రకాశరావుగారి వచన పద్యాలలో స్వాదుత్వమున్నదని నా అభిప్రాయము. వచన పద్యాలలో భావములు సున్నితములు. కవిత్వము ధారాళముగా నడుస్తున్నది. శబ్దజాలము మార్దవముగా ఉన్నది.

మిక్కిలి వాడిన పాత పదములతోపాటు ఈకాలపు కొందరుకవులు బాహాటముగా వాడుచున్న, 'ఇగల తెరలు' 'కలలగారుస్తులు' వంటి అపరిచిత పదములను కలిపి వాడడమున్నా, క్రొత్త క్రొత్త విషయములను సృష్టించుకొనడమున్నా, క్రొత్తరకపు వ్యర్థపదములను కూర్చుకోవడమున్నా కొంతవరకు ఈకాలపు కొందరి పద్యములు అర్థముకాకపోవడమునకు కారణము. ఈకవి లోనే ఇవి కనిపించుచున్నవని చెప్పుటకు వీలులేదు. ఆత్మ

పరముగా కవిత్వము చెప్పుకొనే పలువురు కవులలో ఇటువంటిరీతి కానవస్తున్నది. ఈపదములే ఇటువంటిపదములే ఇట్టికవుల కావ్యములలో అంతటా గోచరమగుచున్నవి. శబ్దసాదృశ్యమే కాకుండా భావసాదృశ్యము కూడా కనుపిస్తున్నది. పలువురికావ్యములలో ఒకేశబ్దములు ఒకేభావములు కనబడు చున్నప్పుడు అదిచౌర్యమనిపించుకోదా—అంటే ముందుగా ఆశబ్దములను ప్రయోగించినవారున్నూ భావములను వెల్లడిచేసిన వారున్నూ ఎవ్వరుఅనే విషయము తేల్చవలసిఉంటుంది. సమకాలికుల కావ్యములలో ఇదితేల్చడము కష్టము. ఆకాలములోనే అట్టిభావములు ఇమిడిఉండి సమానమైన అనుభవములు వేర్వేరుకవులకు కలిగినప్పుడు వారిలో అవిఅంకురించి ఉండవచ్చును.

గ్రంథచౌర్యము విషయమున కావ్యమీమాంస ఇట్లు చెప్పుచున్నది.

'అర్థాంతరములతో కూర్చిన అనుకరణోక్తులు బయల్పడక రసములొలుకుచుండును. ఇట్టివి హారణమును కూడ హరించునవియని యాయావరీయుండు అనెను.

చౌర్యములేని కవిగాని వర్తకుడుగాని లేడు ఎవ్వడు గూఢముగా వాచ్యమగు నర్థమును గూర్పగలడో ఆతం డానందమునకు పాత్రుడు. కవులలో ఒక్కడు ఉత్పాదుండుగను మఱొకడు పరివర్తకుండుగను ఇంకనొకడు అచ్ఛాదకుండుగను, మఱియు నొక్కడు సంపూర్తికర్తగను నుండును. శబ్దార్థములలో నూత్న విశేషములను కనుపెట్టువారును ప్రాచీన సూక్తులలో గలకొంతవైశిష్ట్యమును అపేక్షించువాడునగు వాడే మహాకవియనదగు'

ఈ వకుళమాల ఆత్మపరముగా చెప్పుకొన్న కావ్యము.

ఆమె వాపమ్ము నాహృదయమ్ము, ఆమె
జీవితమ్ములో నాభుగ్న జీవితమ్ము
కెరలి ధ్వనియించి నూరుమ్రోగినది.

అనియు

ఇగిరిపోవునోయేమొ ఈహృదయపాత్ర
మందు తొణికెసలారు సుధాసవమ్ము
నాచెలియమోవి రేకులంటకయె జారి
నేల పాలౌనో...

అనియు

ఆమె లోకమ్ములో లేదు...
అప్పుడే మూగవారిన దామెనాగ
ళమ్మువోలిక...
కనులు తెరచియే నిద్రపోయినదియామె,
నేను మాత్రమ్మె శోకాన నిలిచిపోతి.

అనియు

అది రథమ్ము ద్యోవీధి విహారసీమ
నవతరించివచ్చినది ఆశాశలెగయు
నీవధిష్ఠించి సాగయుచున్నావు దేవి
ముగ్ధమాధురీ స్వాప్నికమూర్తివోలె.
నీరథమ్ము పోయిన పూలదారులందు
ప్రతిసుమమ్ము హసించి స్వాగతమొసంగు
హారతెత్తును మేఘ కుమారి లలిత
భరతనాట్య కళాకలాపమ్ముతోడ.

అనియు కవివ్రాసికొన్న వాక్యములను బట్టి కావ్యమందు వర్ణితమైన విషయము బోధపడుచున్నది సున్నితమైనకవి హృదయమున్నూ తేటబడుచున్నది.

నేడు ఖండకావ్యాలు వ్రాసే కవులలో కొందరు దేశప్రాచీనౌన్నత్యమును పొగడుచున్నారు. కొందరు సాంఘిక

దురాచారములను నెత్తి చూపుచున్నారు. కొందరు గేయములను వ్రాస్తున్నారు. కొందరు పల్లెటూరి జీవనమునుకొనియాడుచున్నారు. కొందరు ఆత్మపరంగా కవిత్వము చెప్పుతూ వారివారి కష్టసుఖములను, అనుభవములను వెల్లడిస్తున్నారు. సూర్యప్రకాశరావుగారు కృష్ణశాస్త్రిగారు, ఘండిపండా అప్పలస్వామిగారు శ్రీ. శ్రీ గారు, మున్నగు కొందరు ఒకతెగకుచేరుతారని ఊహించవీలగుచున్నది.

క్రొత్తక్రొత్త రకపు కవితా సామగ్రి, క్రొత్తరకపు శబ్దజాలము, క్రొత్తక్రొత్త భావములూ అనుభవములూ కూర్చి మృదువుగా మధురముగా కవిత్వము చెప్పగల ప్రజ్ఞ వీరికగలదు. ఇతరుల కావ్యములతో పాటు వీరి కావ్యములున్నూ ఆంధ్రసారస్వతమునకు అలంకారములుగా నుండును. వకుళమాల నిత్యమూ సౌరభ్యోపేతమై ఉండగలదు. దేశాభ్యుదయమునకు తోడ్పడే రసవత్కావ్యములు రచించుటకు భగవంతుడు వీరికి ఆయురారోగ్యములు ప్రసాదించుగాక.

రాజమండ్రి
12_10_32

శ్రీ చింతా దీక్షితులు
బి. ఏ., ఎల్. టి.

అంకితము

అచ్చమాంబకు

తరళ మానానుశ్రుతప్త గీతావితాన ;
మీకిశోరతారాహృది సోకుచుండు ;
నీవకుళమాల ధరియింపుమీవె, లలిత
కంఠమాలగా, వలపూరగాచిరమ్ము,

# ఆమె

ఆమె వాసమ్ము నా హృదయమ్ము, ఆమె
శ్వాసమ్ములే సూనహాస మంజరులు, ఆమె
జీవితోత్సవ ఘంటికా శ్రీలయం దె
నా యెడంద, నా బ్రదుకు సందడులు మ్రోగె.

ఆమె లోకమ్ములో లేదు, ఆమె శర్వ
రీతపస్విని, ఆమె కార్తికీకచంద్రి
కా వయస్విని, సురకబరీవిలాస
కేలితిలకాంత లావణ్య గీతిసీమ.

అప్పుడే మూగవోయిన దామె నాగ
ళమ్ము వోలిక; ఆమె నేత్రముల తుదల
తరళమందస్మితులె కావు, విరులె కావు,
కోనలు కోవక వాలి పోయినవి నాకు.

కనులు తెరచియే నిద్రవోయినది యామె,
పూల మొత్తాలు, లలితహాసాలు, పాంత
రులుగ శయ్యాతలాన కాంగొచున్నవపుడు
నేనుమాత్రమ్మె, శోకాన నిలిచిపోతి.

నాగణించుకొన్న బ్రిదుకు, నన్ను విడిచె
మర్భగానంత బాధాస్మృతులు మిగిల్చి,
నాసఖిమృదు హృదయమ్మె నవయఁబోదు
నవయఁబోదు, లోకమ్ములున్నంతవఱకు.

ఆమె వాసమ్ము నాహృదయమ్ము, ఆమె
జీవితమ్ములో నాభగ్నజీవితమ్ము
కరలి ధ్వనియించి మారు మ్రోగినది; ఆమె
కనుల నాప్రేమ కలగ వ్రేలినది.

ఆమె

నవవిలాస తారాశోభనముగ, మెరుపు
మెరపుగా, ప్రత్యూషస్నాత మృదులహాస
వల్లరీలాస్యహేలా ప్రఫుల్లరుచిగ,
కలల కల్యాణిగా నాకు కానిపించు.

# ఆహరాత్రి

తుహినమబ్బుల తుప్పల్లో; కొండతోంప
నిర్గుణగాన నవ్యక్తాన్నై అనాహ
నేను సిగ్గుతో, వెఱపుతో, నిలిచిన
నెరలచాటున, నగాగ్రాన, నిండు రాత్రి.

పసిడిరేఖల, నునుపైన సున్నితపు
నాయకుని కావలుగా, నాకొరకు హృదయ
మల్లెపూలు గిలగ, వింతగా
అంతరాళమ్ము వలచి ముత్యాలమయిపోయె.

నీకొరకు, మనసోపగా లేక, నిలువ
లేకలజ్జకింత నాపికై లేక, నాలో
తరళకాంతిర కుసుమమ్ములై గగనాన, నలుగా
తరలిపోయితి, చుక్కల దాకిగాక.

రమ్యప్రేయసీ! హృదయ కార్శ్యము నడంప
గాలి కెగసిపోయిన పూల కన్నెవలపు
నాయెడంద లోరాగిల్లిపోయి, కలయు
ద్రిప్పు స్వప్నస్మిత రహస్త్రగములను.

❖

# చాలు

పసుపుకోకల విదళించి, మసకసంజ
లేతచీకటి తెరనివాళింపువెట్టి
చలితపక్షాల నెగయు వసంతకాంత
ముగ్ధకోయిల నోచెనే మూగనోము.

నీలిమబ్బుల చలువ కన్నీటిపాట
నెచట నెచ్చటనో నదియించి, తొగరు
విరుల వగరు నెత్తావుల నుసిపి చెవ
తలక వాపోయెనేమి? చాతకలతాంగి.

వానచినుకున నిలిచిన ప్రసవహృదయ
మట్టె కనుమోడ్పు వెట్టు తీపారువేళ;
పుష్పవయస్వికేళా, సంచారనియతి
చూపుకొనను, పసుపుమసకను కూడ.

చిఱుతగాలికౌఁగిళ్ళ కృశించి, నీలి
మాంబరాంబుధ పాళి నుయ్యాలలూఁగ;
చవితినెలవంక రేక విషాదమంద
ముసుగు సవరించుకొన్నది ముగుద కుముద.

వలిపెవెన్నెల వాసెలో, కలయదిరుగు
చికిలినవ్వులె, సిగ్గుముచ్చికలె, చిటిలి
వలపుమాసిన హృదయాన, పరిమళింప
విసవిసలువోయి, వందురు సెకెలిమనసు.

లలితలవలీలతాంబిక, వెలితిజగతి
హాసములకోడి, షయిఁగోడి, యాలతవోయి,
చివురుజూపు జీవమ్ము కుంచించుకొనగ
తిమిరకల్లోల కోలాహలము గ్రసించె.

ఇంత కోలాహలమ్మేని, యేనయేన
ఊర్ధ్వకయాసహింతు లతాంబి కార్చనముల
దనపుచూపులె, నోసనాసనలెచాలు
పరిణయ విశ్వాసమేచాలు, మనసిచాలు!

# తర్పణము

చీకటి మోయిళ్ళగుంపుల చిక్కుపడిన
మెరపుకన్నియ హృదిలోన మెరయు నగ్న
గీతికాకందళ వల్లీ ప్రభూతలలిత
మందమాధురీ లవలేశమాత్రమేని
చిందునా? మ్రోడువోయి కృశించియున్న
జీవితమ్ములో?

కురియు నెత్తావిమురులు
గొలుపునా? విషాదము కొలుకొని నన్ను
అలరుచూపు పెరుపుమంట లోలయకుండ

మూగవోయిన జీవిత రాగపదము
ఇరుకుచీకటి సందుల నిరుకుకొనిన
యెప్పుడేని వచ్చెదవ? రానొప్పవేని
పని నీయడుగులచాయ నేవరింతు.

❖

ప్రాకినది లసల్లలిత కౌముది
పూలనవ్వుల వలపు పిసాళిగాలి
కొరకో, తనబ్రదుకుకొరకో, మఱపురాని
జీవితమ్మృపా లతాంతాల పలుకుకొరకో?

ఆలతాంబిక చిఱునవ్వు నంతవెలది
వెన్నెల, కిడిదివెన్నెల, నెగటులని
మొలకవెన్నెల, చిలుపట్టు పొంగిపొరలి
యొదిగిపోవు పిశాల పిక్షోదరమున.

ఎన్ని ఎన్ని చక్రవాగిన, లెన్నియెన్ని
కుముదకోరక పాళిక, లమరగీతు
లురుల, హృదయవీణాతంతుల్ కొంతైనన్ని
ననలదోస్లిళ్లనై వేద్య మునురచించి.

అంతనేమాయె-అంబికా హాసవల్లి
కాముసృణవాస నాస్నాన కలన నవక
మంది, సురభీకరిలె; శిశిరాప్తి గోసిన
అలరుదీవలు నాహృదయమ్ముకూడ.

ఆయమరహిమానీ హాసమందు చిందు
మధురహేమంత సీమంతి మార్గరేఖ
గోరగిలిన కాశ్మీర సిందూరతరళ
నూత్నచైతన్య సుషమా మనోజ్ఞశోభ.

అమృతహాసమ్ములో, హాలహాలముచిలికి
నారు; చీకటిసందిళ్ల తారకావ
యస్వినీమృదుహృదినిల్చి హత్తి చిదిమి
నారు; కొనవారుకోర్కె- వాలారుగోళ్ళ

# వృత్తము

కావిచివురుసంజల తారకాచిరత్న
రత్నరాగశుభోదయ రాగగీతి
కారహార్ని దేశమ్ముల, కలచివైతు
రెవరు? పూలనేకాదు నాయెదనుకూడ.

ఈపిలుపులే కడలనుండి? ఇపుడుపిలుతు
రెవరు? శ్యామతామిశ్రము గవిసికారు
కొన్నవీణీవిటంకోపగూహమందు
నిలిచి నన్ను పదేపదే పిలుతురెవరు?

నేనుపోలేన, వదలికోలేన, నిన్ను
సకియ! నీచలితాపాంగ చకితవీధి
కాదె, దిశలుమూసెడు నల్లకాడె, చాలు,
నీచరణనూపురారవోన్మిషితపదము.

అదియొపదివేలునాకు, సమాప్తిలేని
శోకజీవితకావ్య ప్రసూనదళము
ఇప్పుడేని విరియకుండునేమి ? సుభగ
నందనానందకుంద మరందలవము.

తోలుకోలేక, కనుమూసి, కునుకుఁబోని
హృదియె చెలువుకందువ స్నేహవృత్తమెఱుగు
చీకటుల పసందులరాణి! నీకె చెలియు
నట్టి ప్రత్యూష పీయూష హాసశోభ.

# ఉష

ఓయుషోహాసినీ, ప్రేయసీ, ఇదేమి
గానమెగాని, రాగాంక కల్యాణమేని
మొరసి, పులకరిల్లక నన్ను ముంచనేలొ
నిదురమూగిన మూగకన్నీటిసోనల.

ఇగురు కొరసిన కెమ్మోవి తొగరుచిగురు
రేఖరేఖలనిగురించు మృదువిలాస
హాసవల్లరీ పోలిక నోసరిలక
ఎంతసేపేడ్చినా నిశాంతమందు.

తొలకరిల్లిన మబ్బులేదునుకయొకటి,
కనులపడగ; ఆశానిరీక్షయె నిరీక్ష
గా, యుగమ్ము యుగమ్ముగా, కలవరిలితె
రగులుకొన్నదేమిటికె నై రాశ్యమీనుల.

ఈనిశాంత ప్రశాంతమందివ్వరులోత్తు
మంచుకన్నీటిజాలులే మెరగువాగు
జీవపుకొసరుతేనియ జీబుకొనెను
కనటువోని కార్మొయిళులే ముసరునేడు.

చెక్కిళులపస దుల కళాసించిపోయి,
సొలసిపోయిన ఇసిరింత చూపుకొసల
కొనలుదేరిన కడపారి మినుకుతలపు
ప్రొద్దుపొడుపులనే, పులపాడుచునేమొ?

తూరుపుమొగాన తరళసిందూరరేఖ
మసక మసకలైనది కారుపిసపునీడ;
మబ్బుదొంతర తుళ్ళింత మాటుమణగి
నాటిచూపు లేనాటికేనాటికగునొ.

# ఏలమరణించిపోను

ఏల మరణించిపోను? నన్నేల నిపుడు
చుక్కలే, చిరుమెరుపులే, సాగయముబోని
కటికికాటుక చీకటి కవియదేమి?
మీదపడదీ ముహూర్తాన మిన్ను విరిగి!

హృదయకుసుమమ్ము నొక్కొక్క రేకు రేకు
చిదిమి విరియగా జిమ్మివైచినను గూడ
ఓడ్చకన్నీటి చుక్క, నిట్టూర్పుసెయ్యి,
ఆగికోలేన, చెలియ! ఈమూగబాధ.

ఎవరు సహాయింపనోపుదు రీయనంత
సాగరార్ద్రిమహోజ్వల జ్వాలమాల.

ఎవరు భరియింపజాలుదు రీవిసీల
విలయ కాలాంబుదమ్ములో ప్రళయపవన
చాలనమ్ములో రేగిన చరమసాంధ్య
రాజచరణ విన్యాస కోలాహలమ్ము.

తుడుచుకోరాని కన్నీరు, విడువలేని
నిడుద నిట్టూర్పువాంతర, బడలిమూత
వారులేమెద, సందడింపంగ బోసి
బ్రదుకు, నశియింపదేమి కల్పమునగూడ.

ఏల మరణించిపోను? నన్నేల నిపుడు
మంచుగురిపించి ఝల్లనిపింప మకరము
కనులనొత్తి, గద్గదపోవ గళమునొత్తి
మింటజూపుగా చేయునేమిటికి సకియ.

# ప్రతీక్ష

ఈ నిగూహన శ్యామికా హృదయవాటి
నిలిచి చదలేటి యెలుగెత్తి పిలచుచుంటి
నీవనీద్వారమెవరు బంధించినారు
తరలిరారేమి, ద్వారమ్ము తెరువరేమి.

ఇరులచెలి తమోయాత్ర సాగించుకొనుచు
వినియొకాబోలు పిలిచిన పిలుపునన్ను!
గొనుగువోయిన యాకాశకుహరపదము
చుక్కలమినుకులోన కుంచుకొనిపోయె.

తెరచివేయుము వేకువ తీవకొనలు
సాగిరేకెత్తకుండ

నిశాప్రియాల

నయనకోణశోణాంకితనవనవ ప్రి
నన్ను మధురమ్ముగాలికె సి చకితపిక.

విరులునెరసంజచివురు కావిరులతెరల
వెడలి నిట్టూర్చి మ్రాగన్న పెట్టె;

సిగ్గు

వలపులివమె; చీకటివెల్లువలుతరించి

తెరచివేయుము వేకువవీవకొసలు
సాగిరే క్రొత్తకుంచె

నిశ్వాసమూర్చి

తెరలుతెరలుపోవుచు, తరితీపుతోడ
తేరికోలేక, యాశాప్రతీక్షలోన
నెడదచమ్మలుపోవ; అంపిల్లుబ్రదుకు.

ప్రియపులకితసోపాన పథమువీడి
ప్రసవహృదయమ్మునకై సేయువచ్చినాను.

చంచలచ్చంచరీకపక్షాంచలాల
బరువ్రవారిన ప్రణయినీ ప్రణయగీతి
మిహికశిశి రాలసాని లోర్మికలదేలి
తేలి ఎఱ్ఱని చిక్కని నీలిదాః
చెవికినోకన దీమబ్బు చీరదాటి
లేతవలపుదొంతరల తుళ్ళింతపొరల

జాగరింపు లేలోదురాశామనస్వి,
మొయిలు చీకట్లరాయిడి మునిగిమునిగి
వ్రేలినవి నిశాకైశికజాలకములు,
ఈకృశానుప్రతీక్ష వేగింపలేను
తెరచివేయుము వేకువ తీవకొనలు
సాగిరేకొత్తకండ

ఇగిరిపోవునో యేమొ ఈహృదయపాత్రి
మందుతోఁ గికెసలారు సుధాసవమ్ము
నా చెలియ మోవి రేఖలంటకయె; జారి
నేలపాలౌనో
తెరచివేయుము వేకువతీవకొనలు
సాగిరేకొత్త కుండ

# అభిసారిక

ఒక్క చుక్కేవి తరళింప కుంద కవిసి
కొన్న ఈవర్షలక్ష్మి చికురవినీల
కుటిలజాలకపాళీనిగూఢవిజన
పథమునంబోవువనిత ఎవ్వతెవు నీవు.

సీత నూలకై శికపాళి బూతబూసి
సోగరేకులనరవిచ్చి సొగసిపోయి
అమల సౌందర్యసారళ్య మయినబ్రిదుకు
పుచ్చికొన్న సూనములు నవ్వులనటించు.

అందెసందళ్ళమ్రోసిన అమరపదము
అడుగుసన్నలత్రోసిపాడి బడలివెతలు
నిడుదనిట్టూర్పుగాలిలో, నిదురతూలి
వేగునిసియొదలో, మారుమ్రోగికొనును.

నీమనోహర హృదయాన ఏమివలపు
మేఁ సిగ్గొన్నదో కిసమించి పులకరించు;
శాక ఈనవా పాఢ మేఘాలజాలు
తోఁప్రుళుల నీప్రియాణ మెందుకువనిత.

వలపు లోకంటికాటుక కలిసిరియ
మనక తెరచాటు తెరలించి పసిమిపసిడి
సుషిరమధురగానమ్ము ప్రసృష్టవీధి
కలలకల్యాణతోరణముల, కరంగు.

వయసుసాగసిన నీయెద పదమునందు
ప్రియవయస్వి ఏమధువివ్వరించినాడో
కలికిపూల వలపువాసనలకనల్చి
త్రియసిపథాల బోజరికిపువెళ్ళె.

నీలి మొయిలు మొత్తాల నాట్యాలనోతె
లేయెండదకోరికలు తుళ్ళింతలాడ
తడబడుపదాల సిగ్గుదొంతరలువిరియ
కడలతీయువాసన బసిగట్టినావు.

ఇదితమోంతమసాంద్రి, మిదికరాళ
విజనరజనీముఖమ్ము, కానిరుల తెరల
మెరపులేశమే, మిణుగురే, మెరయుబోక
కుటిలమై ముంచుకొనెను చిమ్మటులరొదల.

వేడివలపు చేదోడు వాదోడుగాగ;
పోవుచున్నావు తలపునెత్తావిభరము
అడచుకోలేని నీహృదయమ్మున ని
లీనరాగమహాస్సు వరించుకొనెనో.

చేతికర్పూరదీపిక చీర చెరగు
ఛాయలో చలియింప, ప్రశాంతిలేని
మనసు ముక్తరాగానందమున మునింగి
విరిసికొనిపోవు ఆశానివేశమునకు.

చివురుపాదాలుకందిన, పువులచాలు
విరియబోసి, ముద్దునొత్తు ప్రియునిదరియ
బోవుచున్నావు కాబోలు, పూలనోము
పట్టినావులేమధుమాసవాసరముల.

అలలహస్తాల కౌగిలింతలగరంచ
ఈశుభాషాఢగాతమి, ఎగసిఎగసి
నీయెడదగుసన్నలో నిశ్వసించుకొనను
నీవలెనె నిత్యయాత్రోపజీవినామె.

నీవలపుపయనమ్ముతో, నీలిమాంబు
దాలగాలు, వినీలపక్షాలనార్చి;
కురియుస్వప్నాల గీతాలమొరసి; బరువు
ఔదకరగితేలిపో ప్రయాణించుకొనును.

❖

సకియ, చూపుల రంగవల్లిక రచించి
వేచియున్నది; పూర్వదిశాచలాంచ
లాల హరజటాజూటపథాల పారలి
చిలుకు మిన్నేటి పన్నీటి వలపుకొరకు.

ఎదలు మాటాడుకొన్నవి బెదరి బెదరి
కలసికొన్న వీక్షాంతాంచలమువిచ్చి
చివురు సంజలచాయల నివమి, తడియు
వెన్నెల ననువెలుంగులై మిన్న బ్రాకు.

కరము కరము గీల్కొన్నది, కలికసంజ
ఎఱుపుతావుల చదలల్లి, వెఱపుఁజూపి,
సిగ్గుఁజూపు, తలపుఁజూపి, చిక్కువీడి,
తొలగి, తొలిమంచు తీవలై మలసికొనును.

పెదవి పెదవి చుంబించుకొన్నది, కరంగి
సన్నగా; సన్నగా, విచలన్న వాంబు
దాల రవళింపు మధురింపులేలో, గళము
లోన పాటగా విరిసి కార్రొసియెనాడు.

నాటితొలిసారి కౌగిలింతల హాసించి,
కనులు తెలిదామరల తొలుకారుసోగను
గుత్తకొన్నవి; అచటచివురొత్తు నచట
రాలిపడును, నవోషఃపరాగపదము.

మోవిచివురాకు చలియింప తీవచెలియ
ఎన్నికుసుమాల హాసియించె, ఎదమరంగి
గుబులుకొన్నది.

# కానుక

ఈనవాగమాబ్దమ్ముతో, ఇరులు విరిసి
విరులుకురిసి నీభావిజీవిక వెలుంగ;
కనులకొనల సౌభాగ్యభాగ్యసుభగాంక
రేఖ, సాంద్రమై సురభీకరించు చిరము.

నవసంధ్యోషఃప్రవాళారుణప్రసన్న
నిత్యతారుణ్య లావణ్య నిబిడరక్తి;
అప్సరోంగనామృదుల హాసార్ద్రమగుచు
దినము దినము నీభవితవ్యమున నటించు.

వెలుఁగు చీకటి కౌఁగిలింతల పసందు;
శీతలామలజ్యోత్స్నవాసించు వలపు;
సాంధ్యమల్లీమనోజ్ఞవాసనలకలిమి;
కనుల, హృదయాన, భావాన, కదలుకొనెడు.

చేదులారిన తేనియజీవితాస
తలపులాచికోలేని సందడుల జడుల
పరుగువారుము తలపుచందిరునిదారి
పవడపువిపంచితో, పూలపాటతోడ.

ఇదియుగాది గానోత్సవమెందు లేదు?
కనులు విరిసి సుభగతారకాప్రభూత
చలిత లలితమ్ములైనవి, అళికులాన
నెన్నికలల పెండిలి సందడింపులిపుడు.

తీయని వెన్నెలన్ వలపు
దేరిన యామిని నవ్వుదారి, కో
కోయను పాటలేత వెలుగుల్;
నునుగ్రొన్నన తేనెసోన, మై

ప్రాయని ప్రాతలై మెరసి
పోయిన ఈశుభవాసరమ్ము, నీ
కే యతిలోక మాధురులివే
కయిసేయుము స్నిగ్ధసూనమా!

ఏశుభాశీస్సు వర్షింప ఇవముకొన్న
పూర్ణిమాయామినీ వీధి పులకరించె;
ఆశుభాశీస్సు వర్షింప నీశిరాన
కురియు సుకుమార మందారకుసుమవృష్టి.

# తపస్విని

ఏమి ఏమి

పూల నోముల నోచినావోయి? ఇంత
మిసిమి మెత్తని హృదయమ్ము, కుసుమలలిత
జీవితము దొరకించుకొన్నావు; సఖుడ
వీవె, ప్రణయ తపస్వివివే నిజమ్ము.

ఓ యమాయికుడా! చాలునోయి, గుండె
లురులగాజేయునోయి నిట్టూర్పు లనము
ఎవరెఱుంగుదురోయి ఈ యెదలు చదల
కదలి కదలి విహరించు వ్యథల పదము.

ఎవనికై తపియించిపోయితినో నేను
అతడె లభియింప విచుతునా? అసురసంజ
చికిలితొలిమంచు తీవ సజ్జప్రుకచాయ
పిదులగా, నను నేనె యర్పించుకొనక.

చనవు లివమిన మా పులేశాల నెపుడు
చివురు జూపెనో నీ ఎఱ్ఱకీరకనులు;
అపుడె రాగిల్లి నాహృదయమ్ము, వలపు
పూలజల్లుల నిట్టూర్చి తూలెనోయి.

అసలు నీమీద నిల్పిన యాసకోసల
జారిపడిన స్వప్నాల లేశాలె, నన్ను
ముంచుకొనిపోవు, నాశరీరాంచలములు
కంచుకొనిపోవు, కనుకదృగంచలములు.

ఏమియును కోరుకోలేను ఇపుడు అపుడు
త్వన్మధురదర్శనామూల్యభాగ్య మొకటి
దక్క అన్యమ్ము వలదు, సుధాపునీత
హృదులరాగమ్ముతోనేని ఈమాసమ్ము.

అవునులే, లేశమేని శోకాతిరేక
మాచికోలేము; లోకమే అతిచిరాను
భూతగీతితో నర్తించిపోవు; మౌన
గతిని రేయితో సుప్తజీవితము గడచు.

ఏదియొకటైన గానిమ్ము ఇరువురమ్ము
ప్రేమసీమాంతముల పరిపాలించినాము
సోగవెన్నెల శాల్మలీసుమములట్లు;
ఎన్నటికి నేని నీదాననే నిజమ్ము.

# దేవి

అదిరథమ్ము, ద్యోవీథీవిహారసీమ
నవతరించివచ్చినది ఆశాశలెగయు
నీవధిష్ఠించి సాగయుచున్నావు దేవి!
ముగ్ధమాధురీ స్వాప్నికమూర్తి వోలె.

ఏను పదసీమ నాదిగిపోయితిని, నిన్ను
జూడనాసమోసులువెట్ట, సుప్తమౌన
మధురలజ్జానవోన్మీలమంజులమ్ము
నీకిశోరశరంపాపాంగ నిశితరేఖ.

దేవి, లక్ష్యమ్ముచెదరని దృష్టికపుడు
గోచరింతువు రోదసీ కుహరపదము
మెరసిపో, మధుజ్యోతిస్సు గురిసివైచి
నిలుకడలుగన్న సౌదామనీవిధాన.

నిరతమ్ము పఱచిన పూలదారులందు,
ప్రతిసుమమ్ము హాసించి స్వాగతమొసంగు,
హరితతృణము మేఘకుమారి లలిత
భరతనాట్యకళా కలాపమ్ము జూపె.

# శుభాంగి

నేను కార్తీకమాసాంత దినము, మొరసె
నీనభస్సు, జలదరాగ మిపురువెట్టి
ేబుకొనె విషాదపరితిసీర; దెసలు
సాంఖితిమ్ములై నటియించిపోయెనేను.

పల్లుగాం దూగసాగె వర్షమ్ము, నీదు
రూపు నింపుకొన్నదికనుపాపలోన;
కరగిపోనీను, మాసిపో చెరగినీను,
నింపుకు మననీను, నాలో నిమిడ్చికొందు.

ఈ ఇమిడ్చికొనిన రూపు ఇంతలింత
లౌనొ, చెరగి మాయునొ, విషాదాంతగీతి
కౌనొ, సుమధురమోదామోద లులితరేఖ
చాయగా పురివిచ్చిన జాడ సగునొ.

తెలిపకో లేకపోలేము; తెలియరాని
బాధతో, తపియించిన బ్రతుకు, మహాన
హృదయగీతాలితో, ఘనాస్మృత్తిను ఝుర
ఘూర్ణలతో పారబ్రాకిపోను శుభాంగి.

❖

దేవి నవపవిత్రాలయాదీపశిఖలు
మూర్తిగాలు రచించుకొన్న నిఫ్ర్యాభూమిని
నిలిపి యున్నాను పూజానికేతమునకు
సన్నజాజులు దోసిట సంతరించి.

క్రొమ్ముదులచాలువిడబోసికొనగ, జాతి
జాలుగా రాలిపడిన ప్రసవమానోజ్ఞ
తారకాకోరకములు దొంతరుల చూచి
చమకితాలోకనాన నిశానతాంగి

ఈశదన్మసపుంగాలు తొగిసి ఎగిసి
నన్ను పడకించు, అవ్యాతఘుంటానినాద
ములకు నెయ్యెల్ల నటియించి పోవునేలొ
హృదయజీవితసాంతస్వీపదమ్ము.

జాలు వారిన కనుబొంతశాలలను
కీనిత్రై కాంత గీతాని షేపితాన
మోహమ్వకనుదో ఘుంశోనతమూ గ్రిశోడ
ఎవరికొరకు నీకొరకె నే నెదురుచూతు.

విసిగిపోలేదు కాని నే నెడలిపోవ
పదము సాగింప నెవ్వరో పలికిరిటుల
అనుమోపిరియూ! ఈవిశాంతాంతరాన
ఎవరి కొరకు నా కొరకె నీ నెదురుచూతు.

గోసిఘల సన్నజాజుల దొంతరంపు
పనకు శేశయుపాళి విహాళి పెట్టి
నిలిచిపోయితి, నిలునెల్ల పులకరించు
చూపు తెలికాంతి కౌగిళ్ళసోలిపోయి.

ఏవల వేచెనో పరిమళించిన
జీవితభాగమందు న
న్నే వరియించినావు; తలపించుక
తోచని మేచకాద్రి ఛి
ధీవిలసన్నవోదయము
తీయమునోయెను; పూవుపూవులై
ప్రోవులు వడ్డలేతవంపుల్
మధురించి సుమించె జీవితన్.

ముసి ముసి నవ్వులన్ విరియు
బూచిన మొత్తని పుచ్చపువ్వులె
న్నిసికతసీమలన్ కలసి
నిత్యమునృత్యమౌచేయు, పవిత్ర్యమౌ

హాసితమ్ములైన నీ పచ్చని
        తాంబకమ్ముల్ సుఫలన్ చివుర్చు, కే
వసలె, ప్రసూనకాంతివయి
        యాశలఁబ్రోయెదు, సందెచాయలన్.

ఇరువురి చూపు లేకమయి,
        ఎన్నిసుమాలనో తేనెలూర్చె, తా
మరసకిశోరపత్రముల
        మాటున పాడెదు తేటిపాటలన్
విరిసిన స్నిగ్ధరాగమధువే,
        తరళించెదు నాయెడందలో
మొరసిన జీవగీతికలు
        మ్రోగిసెను మంజుల శింజితమ్ములై.

❖

పూవులఁ దేకులాడిపడి
పోయిన యీమునిమాపుఛాయలన్
తావుల నోల్కఁబోసినని
తారకకోరకనాళి, నా యెదఁ
మోవఁగరాని రాగమధువుల్
నటియించి విలీనమాయె నా కోర్కె
తాఁ నిలిచెనో; చీకటులె
కాంచి వపూపునో; జీవితమ్ములో.

# ప్రాషి

మిసిమివెన్నెల, తొలుకారు పసిడివన్నె
మొగలిపూల కన్నెల సరమోప్పు నిదుర
కలువరింతల, చివురొత్తువలపు రేక
లేతనునుమబ్బు రేకలో లీనమాయె.

మధురమేమొ, ఆశారాగమధురమేమొ,
నీహాసించు వెన్నెల, హిమానించి, పడుచు
కన్నెలగసంగె నగవు నిగారమందు
విరిసివాపించిపోయె, జీవించిపోయె.

కలలై, తారలై వెన్నెలై చలితలలిత
రాగమూర్తులై, వినువీధమ్రోగిపోవు,
లేక, ఈనాడు ఏనాడులేని ఇంత
మధురిమోన్మత్త లాస్యసీమంతమేమి.

ఓయి తారామనోహరా! యుష్మదీయ
హాసరాగానురాగ వీక్షాంచలములు,
నాకుటీజాల పదసీమసోక, సుప్త
తప్తహృదయమ్ము త్రుళ్లి నిద్రాణ మాయె.

అప్పుడు సాంత్వన మిత్రములైన నీ సు
ధాకరమ్ము చాచితి వీవు నాకరమ్ము
కొరకు, అరచాటు సిగ్గు దొంతరల నిమిడి
కూర్చుకొనుచుండ ప్రేమావకుంఠనమ్ము.

నానిశాలోక నావేదనానుభూతి
చూచి; చకితభ్రుకుటిలతాక్షోభ చూచి
మూతవారిన కనులట్లె పులకరించి
విచ్చుకొనిపోవ, చుంబించివేసినావు.

పతితనిర్జనజీవితస్మృతుల, వెలుగు
చీకటుల కౌగిలింతల చిందులు, కీటల
నీలినీలాలకాలిక నృత్యకేళి,
స్వప్నవీథిక నలసాలసమ్ములాయె.

మనల దేనాటి బంధమ్మొ? మలసిపోని
సాగసిపోని యాశాకాశశుభ్రవీథి
నిదుర దేలిన యెద గదియింతువోయి,
అంతమే లేని కాల మున్నంతవఱకు.

అంతనే సోలిపోదు, నీవంత నిత్య
యాత్ర సాగించుకొనుచు, వియత్తలాన
పరిమళాహ్వాన తోరణపంక్తులల్లు
చెచ్చెరచ్చటికో ప్రయాణించిపోదు.

# సంక్రాంతి

వసుపువచ్చనిపైరులు మిసిమిరేకు
అందగించుకొన్నవి, పాయుతైస్రవించె
వృద్ధగాత్రము, ఇంటింటవిరియబారె
నీలికలువరేకుల తోరణాలమాల.

నింగినీలాలచాలులో రంగవల్లి
సందెపువ్వులుగా నందాల చిందె; చెదల
నల్లుకొనియె, హేమంత దినాంతలాస్య
మంగళాంతగీతిజ్యోతిరింగణమ్ము.

శుక్లపక్షనవోదయస్ఫూర్తిలోన
మలయువలిగాడ్పువడకించు తలములందు
ఎడఁలు ఎదలు ప్రేమారఁ సూత్రించుకొనును
నిత్యరాగమ్ముతో ముడివేసికొనుచు.

వేఁడి, వెన్నెలబిళ్ళ, గొబ్బిళ్ళనాఁడే
బడలియున్నావు, ప్రియయొగ్గొపసుఁ గసలె
తీరక యుండేదు, ఇంకప్రతిష్ఠకోసె
గడపగానె నె మాసంకల్పకమ్ముగఁబడు.

నీమోవికొసలు, ప్రాఙ్గింపుకొన్నవి, తేఁకు
కాంచక బంధూకరాగప్రశస్తి
నీచిఱునవ్వులే, నిశితమార్గసుధ
దమ్ములై వలయాకృతమ్ములాయె.
నీకనులైనవి, ఆకొన్నకోరిక
దుప్పిళ్ళింతలాడు ప్రరోహకములు
పులకించిపోలేని పలుకుసోనలమూర్తి
తే, సప్తరాగబాళి పునాదిక.

పువ్వులుపువ్వులుగా విరబోసికొనుచు
నీవుపోయినదారుల నీడలందు .
చిన్నరుజూపులతో సుధాజీవితమ్ము
కలుపుకొన్నది మకరసంక్రాంతిసిరుల

# ప్రసక్తి

చరమసంధ్యానభోశ్వర, చరణహస్త
లలిత విన్యాసరేఖికా విలసనాన
అమర సుమరాగరంజితమైన ఎడద
తాంపెవించెను మృత్యుగీతాప్రసక్తి.

❖

నాకనుపాపలో విరిసి
నాట్యముచేసిన నీదురూప రే
ఖాకమనీయతల్, చకిత
కాంతుల నూలల తేలిపోయి, నా
నాకశుబంత వీధుల,
మృణాల మనోజ్ఞ విపంచికానినా
దాకులరాగ పాళికల,
తారెను తీయని స్వప్నరేఖలై

ఓమధుశోభనా! సురభి
ళోదయవేళల, పాలిపోయి నీ
కోమల రూపరేఖ
వినిగూహనమార్గములన్ నటించిపో

నీ, మలయానిలాల
పులకించిన గౌతమి లేతగొంతులో
ప్రేమసుధారుచుల్ చిలుక
రింపని, నేతనివొందకుందునా.

నీనయనంపు నీలపుకనీనిక
లే, నెఱచూపులే విభా
తానిల చాలసమ్ముల
అనంతములై నటియించిపోయి, శో
భానట దూర్మికాశిఖర
పాళికచీకటి రాసింవోయఁగా,
సోనలువార నేడ్చెదన,
శోషిలిపోదున, స్వప్నవీధికన్.

# ప్రత్యాశ

ఇపుడు నాగొంతుమూగవోయినది, వాన
కారు; గాయని కోయిలే కలికిగళము
నొత్తు; వినబోదు చివురివురొత్తుపదము
లామెహృదయమే జడమాయె, అచలమాయె.

ఇంకకనియేమి, మనియేమి, ఎగసికొన్న
మంచుగాలిజల్లుల తలారించుకొనుచు
పదముసాగింతునేకాంతపదవియందు
ఆమెకనులే తమస్తమస్సంకిశములు.

ఏనుపాడిన, గీతు, లాలింపలేదు,
వలపుకారుటెడారి; కలలనిశీధి;
పూలకడుపులో భాగ్యవిభూతి మూచు
నామెబ్రిదుకులో లేవలపాశలేను.

పూవులే కాదు తారలే పూవి పూచి
కలికి బంగారు పుష్పాలుగా కరంగ
ఈ అనంత తృష్ణాప్తి కేదీ సమాప్తి?
ప్రణయ గాథా విషాదోత్సవమ్ములోన.

ఎన్ని బంగారు స్వప్నాలు, ఎన్ని శిల్ప
కోద రూపాంతర తాంత్రాల నొసగినాను!
కాని, సురభీకరించి విసినాము
ఆమె కారుచిచ్చాలలో నవియు వెలుగు.

ఎంతగా ప్రాణము కరచి పోయినదో గాని,
శ్రుత ప్రతుల పిండును [illegible] చేర్చిపోవ
పరిణయమైన మేను, ప్రాణముగాని, నేను
భావముక్త్యా నా ప్రణయము ప్రాణ్ణావైవ.

కలలపదాల తూలుచు
సుకమ్మగు నిద్దురలేని నేను, ఆ
కలితములైన జీవిత
సుఖోర్మ్ములతేలుచు; చుక్కపాటులో
కలసిన యట్టులౌదు,
ముదికాంక్షలు మ్రోయును చీకటింటిలో
తొలగి వెలుంగురేకులయి
దూరపు దారుల సన్ననీడలై.

మాసిన జీవితాన, వలపారిన
కోరిక, చిందిచింది ఆ
శాసకలమ్ము మ్రోయుచు
నిశాదివముల్ పులకింపజేయు, ని

శ్వాసమధూళిగాపదము
. చక్కిలి గింతల పాటపాడి, ప
నేసట యేనిలేక
వినిపించిరగుల్చునెదర్ పదేపదే.

హాసములో, తమాలమసృణామృత
వీక్షలో, లేతహస్త వి
న్యాసములో, ఎవో మరి
హృదంతరమున్ కలగింపువెట్టు, నీ
వే సడిసన్నయున్ జలద
రింపనివేళల వచ్చినావా, కా
నీ, సితమేఘముట్టుల
చరింతును నేను విషాదవీథులన్.

# అదృష్టవతి

ఓ అదృష్టవతీ! చేతిచాయలందు
దిరిసెన సుమాలు వరాలుగురియు, లలిత
జీవితానందమందాల చింధు; చిందు
అమృతవాసంతలవలీలతాంత మధువు.

ఆ కరమ్ము కోసమ్మె, ఈ హాయసమ్ము,
త్రిజగతీహృదయమ్ము, నా హృదయమటుల,
వేసటవిసువేళల వేచికొనును,
ఒక్కనిమిసమ్ముకా, దొక్కయుగముకాదు.

చలువ విరియని విషమంపుజల్లులందు
మృదులకైశికపాళిక చెదరబార
సగము సగము మూతలు దీరుమొగుడలేదు
ఉభయసంధ్యల మేఘమాసోత్సవాల.

అప్పుడెప్పుడో కలగాంచి, యువశమైన
నాటికాంక్షాకణాలె, కన్నీటిచినుకు
రొదలసొలసె, కలనె సాగరోదగాల
అలముకొనుచేమొ విశ్వవిశ్వాంతమిపుడు.

ఎన్నినాళ్లైనగాని సౌహార్దిని ఇగురు
వలపు, కడగంటి తెలిరెప్ప దళములందు
నిదురదేలిన చదలేటి సొదలనఘుమ
కరగిపోయినవెన్నెన్నొ గళరవాలు.

ఇపుడుకాదు మరెప్పుడో ఇవముకొన్న
బ్రిదుకునట్టె తరళించిన పరిమళాలు
చీలికలు-చీలికలు వారి సీలిదారి
తరలిపోయెను తరళాంశుకరమొలేక.

ఆశలే అంతులేక ఆశాశలందు
గడలుకొననిమ్ము; హృదయమ్ము బడలనిమ్ము;
విరులెగాని, సంజపెదవి విరుపెగాని
లేక, మృత్యువునే కబళింపనిమ్ము.

ఎదను గుదియించు తుదినాటి ఊహలెల్ల
చెదరిపోవనీ, చెదరినశింపనీ వ
నీపదాంతాల, స్రోతస్వి నీపదాల,
విరులు ఇముడునా కాంగొన్న ఇరులతెరల.

ఆలవలీలతాంబిక, దృగంచల
చంచల చంచరీక వీ
క్షాలవమాధురుల్, విరియ
జల్లిన, గొజ్జగి సెజ్జలందు, ని
ద్రాలసతన్, కనుల్ మొగుడ,
ఆరని తీరని శోకవేదనల్
వ్రేలెను, మాలలై, గగన
వీధిని రాగమయూఖపాళులై.

విరిసిన సందెలో కలయ
వీచిన, గాలుల మందవాసనల్
పిరివిగ సోనలై కలసె,
ప్రేమపుటూర్పుల సందడింపులన్

మరగిన బాష్పపాళికల
పాటరోదల్ ధ్వనియించె; పచ్చక
ప్పురపుసువాసనల్ మఱపు
వోయినతావుల కోరగించెడిన్.

పవడపు కాంతి చిప్పిలెడు
భాగ్యవతీమధురాధరమ్మునన్
కవిసెను; కావికావిరులు
గాఢముగా, కబరీ వినీల మ
ట్లి; వమినమంచు జల్లు
పులకింపుల జీవితరాగముల్ పువుల్
పువులుఁగ సౌఖ్యముల్ విరియ
బోయెనునిద్దురలేని శయ్యలన్.

నా యెదరేగు కోరికలు

. నల్లని మబ్బుల నీలిచాలులన్
మ్రోయుచు మూగవోయెను,
విముక్తవిషాదవిహాయసాన నే
నే నెటకో యొకప్పుడు
చరింతును, క్రొంజిగురాకుతోటలో
చాయలు చాయలై విరియ
జల్లిననీడల నందగించుచున్.

# నిశ్రేణి

ఈధనుర్మాస సౌభాగ్యమేమియేమి
ఇంత జీర్ణించుకొన్న నాహృదయమిపుడు
మ్రానువడ్డది; మధురసంధ్యానిలంపు
శీకరమ్ములనేని హాసింపకుండ.

ప్రకృతి, కాంతిల్లి, మధుర శోభనల, పుచ్చ
పువ్వు లేత వెన్నెలల, నవ్వుకొని, ముద్ద
బంతిచేమంతి బంతుల పరువుచూచి
మోమువాంచి, సుధాత్రపామూర్తియామె.

ఎవరు లేరేమినాకు! నేనే విముక్త
విరహసుషిరానమ్రోసిన, తరళనయన
పాళికామధుమాలికా పదములొలయు
అనుర సంజలో గొంతెత్తి అవసిపోతి.

మూఁగచెరవీడి ఎప్పుడు ప్రొద్దువోవు
ఇన్నినల్లనికన్నులు నన్నుచూచు;
తెప్పవాల్పవు, గ్రుడ్డు ద్రిప్పుకొనవు,
వెఱచిపోదు నేమోయన్న బెదరులేదు.

ఆశతో, రాగసూత్రమ్ము లల్లుకొనుచు;
మొక్కవోయిన లోకమ్ము ప్రాంతబోక
తూర్పురేఖలో నిట్టిట్టు త్రుళ్ళిపడుచు
కడలుప్రాకగా నిశ్రేణి గట్టికొందు.

## ౮ రయిూప్తి

శ్రావణ చంద్రికా మధుర
 శాలల, నీ తెలివాలుకన్నుఁ రా
గావిలమై చలింప, కుసు
 మాంశులజాలుల జాలువార్చి, పూ
దీవలు మ్రోగిపోయి, తరి
 తీపులు పోయిన స్వప్నవాటి ని
ద్రావిరతిన్ విసీలచికురాల
 పదమ్ముల నూర్పుబుచ్చెదన్.

ఏవలపన్నినావొ, కల
 గింపులు పోవని నాయెడంద బం
ధానిలమై తపించి కలతన్
 నిసిరింతలువారె, రాగముల్

ప్రోవులు వడ్డ జీవవధమ్ముఁ
    • మసివారిబిపోయినావు, ఈ
శ్రావణయామినీ హృదయ
    రాగములన్ వసివాళ్ళు వార్చుచుఁ.

ఏవెలి దమ్మిపూవు కృశి
    యించిన నావిరహాశ్రుపాళికా
జీవిక, జీరవారిన విశీర్ణ
    హృదంతరశోక వేదనఁ;
రేవెలుగేని మ్రోయుదు
    దరిద్రము, శూన్యము, పాడువల్లకా
డీ, విధిహస్తనాలితము
    ఈబ్రతుకెట్టి సమాప్తికోరునో.

నేనువిషాద గీతికల
నీపదసన్నిధి పాడినాను, కా
నీ, నిదురాలసాన బరు
వెత్తినకన్నులు పక్ష్మలించి, స్వ
ప్నాన, రహస్స్మృతిస్ప్రహాల
వ్రాలినవల్లిక వైహాసించి నా
వీనిశిమాధురిసేకలగి
వేగెను నాయనుభూత సౌఖ్యముల్.

ఈవెలి వెన్నెలన్ ఎద
నటింపులువోయిన తీయకోర్కెనె
త్తావి, నిశాసితాంబుద
పథమ్ములయంచులతూగిపోవు, ఏ

నా విధురామరప్రణయ
పూరిత విశ్వవియోగరేఖికన్
ప్రోవులు ప్రోవులై విరిసి
పోవును నా బ్రదుకు కార్చిచ్చుపోవగన్.

నీయనురాగగీతిక కనీనికలన
తరలించి, శ్యామికా
చ్ఛాయల తారితారి, కలసజ్జల
శోటిల్లి మాసిపోయె, శో
కాయతనాస, నేనె రుధిరాశ్రుల
నింపిన జీవపాత్రి సే
వేయమరామృతస్నపిత
పేశలజీర్ణచితి సన్నసంజగా.

మ్రోయుచు రాగవీచిక

        నిముక్త హృదంతరవీథి, నీలవై

హాయనవీధి నిగ్గుల

        వెలార్చుచు వెన్నెలపుల్గుల, తారకా

పేర్చియుసి, కంటినీరు

        నునువేడి తలంపుల తారులాడ, కై

సేయకయే నశించు

        వలిసిగ్గు తోరంగిన నీలినీడలన్.

తెలినురుగుల్లు వోవుచు

        నదీమణి గౌతమి చాచికొన్నయా

నలు సకలాశలన్ విరిసి

        సాగరమేఖలలై లయింప, నీ

నాగరికపు సంగీలింతల

నివేదిపదమ్ముల్లాగా, మూగవోయె, వే

దలికొన లారుప్పచీకటి

కనాలంటి మూను శోకమూర్తి

# నాకేసుఖమ్ము

ఇదిపవిత్ర మిదానోక మిదివేయొనంగి
నావు; కైసేతు కౌగింట నవ్వుతోడ.

పవిత్యాగమన్స్మృతి, స్వప్నాల పరిసవమాల
తెరింపివేసి, నాకోసమే కెంపుటెరుపు
చూపులహాసించి, అత్తియాసురభిళోత్స
వాలకేలర్పించు; ఆపరసాంధ్యాలలంటి
చిలుకరించిన, అమ్మకేంపు పేసతోడ,
కొలువ వచ్చిన మల్లిక, పిలసనంపు
పులకరింపుల నవ్వస్నిగేలనుచేయు
పనుకేలుగిలింతూనా, పనునవ్వ
లేతవలపుతో నాన్యయమర్పించివేయు
గాంధ, మనసార చూరాడగలనచికము?

ఇదిసహింపగారానిదే నేసహింతును;
ఇదిబ్రదుకు గతిఋంచుకొన్నది, అమూల్య
మినిపవిత్రమిూకోక మిూనేయొసంగి
నావు!

అంతమే లేని కటికలో కాంతమని
కోలుపోదునా, గొంతెత్తి కోరుకొందు
నా, నిశాంతవ్రశాంత గ్నానశాంతి
ఈసియుక్త శోకమ్ము నాకేసుఖమ్ము.

# మఱతునా

మఱతునా మధురోజ్వల మూర్తి నేను
త్రెంపికొందునా, నా హితజీవనివహమూ
అదిరెడు జీవిక విరిదార్ల్యమనగీతి,
విడతునా, అమృతాశ్లేష విగతి నేను.

ఊపిరాగి ఏపాదమ్మో. ఇప్పుడప్పుడూ
మోసికొనకుందునా, శోభ వాసరాల
తీయపన్నుల, వెలసంద ఇరులుచిమ్ము
కనుపలో, సౌగిన్యాయాలో, కెలలో,

ఊరచించుకొనసరయ్యా, ఎన్ని కుసుమ
వాసనలజల్లు విరజల్లు, వాడువోని
కోరికల రేచు, నా కంటకూర్చు లేక
కొలిచి వొప్పుడు అజ్ఞాత కహాయువులోత,

నాగళ మలంకరించుకొన్నాను నేను
ఎన వెన్నెల వెల్లువేయించినాను
ఎన్ని పూలమాలికలు రచించినానో
నా కుటీరమునకే గాదు, నీకే గాదు.

ఎవరో కుంతలతరంగాన ఇవతల్లించి
కొసలు సాచి, వేగించు, ప్రియా నీ పదాల
పాడినవి వనాంతందినాటి వలపుగీతి
వినుచు వివశమ నా యెడద పరిష్వంగించుచుం.

నా కుటీరపదమ్మున, నవకిశోరం
మృదులమైన తెలిపదమ్మున, మృత్యుమూర్తి
నిలిచి, చీకటిచేయెత్తి పిలిచినైవ
మాత్రతో సాగినన్ను, నిన్ను నేనాత్మతోనా . . .

# నేను

ఈ నవాషాఢసంధ్యలో ఇగురుగాలి
తొందరల కౌగిలింతల తొట్రుపులాడి
మ్రొగ్గికొని, విడిపోయిన మొయిలుతునుక
నేను, నా దారిలో వెలుగనిలేదు.

నా శరీరాంచలాల పలాశమసృణ
తరుణతుహినారుణము విభాసురము కాదు;
ఉదితమే లేదు, సుషిరాశుభోత్సవమ్ము,
కటికచీకటుత్రిప్పింతల కలిగిపోదు.

నన్ను ఎవరైన జూతురా, నాకు జాలి
గీతికలు వినుపింతురా, లేతగొంతు
బొంగువోవునో; కన్నీటిసోనల దేలి,
గాలినిట్టూర్పుజాలులతూలి వనక.

ఏమూగొంతెత్తి పడ్చిన ఏమ్పగీతి
ఎవరిచెవినిసోకక, నాసఖిహృదయతంత్రి
నొత్తునా; ఇంతలో రాగమొదిగిపోన
కడలుబధిరీకృతమ్ములు కాకపోవు.

ఏనుగాలిపక్షాల చరించి, ఎరుక
లేనిదారుల బడిపోయి, నానివాస
మెపుడు జేరిగో లేక, స్వనింపలేక,
నెలుగుస్వప్నాల చేజార్చివేసికొందు.

నాసకియకన్నులరమోడ్పు, మోసికొనిన
బ్రిదుకు బరువెత్త కన్నీటిపదములూర్తు,
నెకిలిచూపుల సందళ్ళ వెలితితోడ,
ఈవిషాదయాత్రికు సాంతమేనిలేదు.

# ప్రవాసి

ఈ అరుంతుడనేనిశా హృదయమునకు
నిలువ గోడింప నిట్టూర్పు నీడలేదు
కాలుకదపితినేని అఖాతకఠిన
శూన్యనై రాశ్య గర్భాన సుడులువడుదు.

ఇంతకన్నిటి తపింజేరయుసి, ఈయ
నంతలోకాస కటికశూన్యమయిపోయె
శ్రావశ్యామలాంబోధరములకొనల
మినుకులొత్తెడే నాంధ్యకమిస్మరకాంతి.

తుహినరేఖామనోజ్ఞ మాధుర్యలేశ
మేని, నాలోననే మధురించుకొనగ
హస్తములసాచి నాహృదయమ్ముసాచి
ప్రేమవాసనాపాశాల వెదకుచుంటి.

సంశయచ్ఛాయలుదాటి దుర్భయములీడి
రగులుహృదయాన, ఆశలు రాపుపెట్ట
మరిమరీ గవేషించుచు తిరుగుచుంటి
నదియుమీభీషణనిశీథమైననరయు.

నాపిపాసార్తి వాయక, నవసినవసి
నునులేతపుకోసమే కాంక్షితనువహించి
తెలియగారాని బాధతో త్రిక్కుఘులనలి.
కాంతులు, సలంతియూహలు, కలలగాంతు.

నాబ్రదుకుదారికొరకు యానందబాష్ప
రేఖ, వాసింపమది తెలారిలుదుగాని
కాలయాపనజీవాన కలయదిరుగు
భృంగడింభకమున్వోత్ర కరిభ్రమింప.

ఏమి జ్ఞప్తించుకొన్నానో; ఏకమున్న
అద్దరియొ జీవితకపల్లవచ్ఛాయలందరగిల్లె,
ఇన్నికల్పాలు గడచిపోయినను, మొటిల
చివురువెట్టదు, వలపుల నివముకొనక.

ఎపుడు నాలోనిప్రేమ నశించు, నపుడె
నేను; పావురాకంఠాల నిలిచికలసి
పొంగివచ్చుగుబాళింపుల పొరలుకవిత;
నీరసిలి, రాలిపడి, మరణించిపోవు.

# నైస్పృహ్యము

రెప్పవిప్పని తొలిపొద్దు నేనువిచ్చి
పరిమళింపని, కలయేని విరియబోని
పసిడివెలుగునూలి నవమేని మసలి మొగయు
నీదరిదరిగిపోలేను నిలుతు నొకడ.

నీలికడయెలేని, నానాభ్రునివలేక
చలువవెన్నెల నీని పిపాసలేక
సూర్యులేరాక, కలసిసిరోత్తమ్ములేక
ఎండిగడ్డికట్టలమాఱు పోయునదియెడద.

కలిమిమ్మనది ఈ ప్రపంచపుగనగమ్ము, జగతి
శోభనమ్ములు నా గమ్ము తలె యగాధ్భుకొనిపోయె;
కానిమఱచి శకగించి కరగిచనిన
స్నిగ్ధకామునిరేఖ వాసింపదింక.

జేవురిల్లి, ఝుంఝుకొని, శుష్కించిపోయి,
మునకచీకటి ఫురిపిచ్చి మసలుదారి,
రాలిపడిపోవుతలిరుపత్రివనొదిగి
ఒదిగిసిగ్గుగాంచిప్రతీక నాపుపెదవుపోగులు.

హృదిని, పదనునెక్కిన నాటిమృదులరక్తి;
సుభగ తారకా కోటులు సాగయుద్యుతులు,
పులకరిల్లు నీదరహాస కలిక వెలిగి
బ్రతుకు బ్రదుకెల్ల నొక్కస్వప్నముగ మార్చు.

నినిసువానేరులేని పృథ్వీతలాన,
కారుక్రమ్మిన చిమ్మచీకట్లతోడ
క్షుధితహృదయాన, నాలోనగోసకోనుచు
నెవ్వగోయు మునుపటి జీవితపుసొదల.

ఏదనూహ్యరూపిణియై, జిహ్వికలసాచి
భీకరాట్టహాసాల ఝంకరించి
నాశిథిలజీవితపథాన, సర్వసమ్మో
హనము, నేయించబోదు కుంచెయాలింగనము.

ఏనిమునమేని నాకమహీతలాన
కలువ నిష్ప్రభావేదనోచ్ఛ్రితమైన
విలయఘోర తిరస్కార కలనదక్క-
ఇతరమేమీనరాదు......

# నివృత్తి

ఇదివిషాదజీవితము, కృశించి, చివికి
వెన్నెలపసందు లేక మార్వెట్టుపూల
పుటికలో లీనమైనట్టు, పొద్దువోవు
అప్పుడో ఇప్పుడో విశాలవిశ్రాంతమందు.

లేనిపోనియూహాపవమానగాన
మధువుచిందినతావుల, శిథిలమంది
కృంగుపడియున్న నా యెద కోలుకొనని
పూర్వసౌఖ్యానుభూతిలో పొగులురగులు.

అంతకంత కసంతకల్పాంతమందు
జీవితము, వేడికన్నీటి చినుకుతునుక
గా, నిడుదయూర్పు లేకగా కరగిపోయి
కలసిపోవు స్వప్నావలోకనములోన.